## మల్లన్నసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులపై పరిశోధనకుగాను హైకోర్టు న్యాయవాధి రత్న విజయ్కు ఓయూ డాక్టరేట్

**తెలంగాణ వీణ/తార్నాక:**



హైకోర్టు న్యాయవాధి కంతి రత్నవిజడికి( కంతి విజయ్కుమార్) ఉస్మానియా యూనివర్సిటీ లా డిపార్టుమెంట్ నుంచి పీహెచ్ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ప్రొఫెసర్ వై.ఎఫ్. జయకుమార్ పర్యవేక్షణలో లా రిలేటింగ్ టు ప్రాబ్లెమ్స్ ఆఫ్ ఇంటర్నల్లీ డిస్ప్లేస్డ్ పీపుల్ ఆండర్ ద లాండ్ ఆక్విజేషన్ ఆక్ట్ 2013 ఏ కేస్ స్టడీ ఆఫ్ మల్లన్న సాగర్ ప్రాజెక్ట్' (భూ సేకరణ చట్టం 2013 అంతర్గత నిర్వాసితుల సమస్యలు హక్కులు అనే అంశంపై తెలంగాణలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక పరిశోధన) అనే అంశంపై సమగ్రమైన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను యూనివర్సిటీ రత్న విజయకి డాక్టరేట్ను ప్రకటించింది. విద్యాభ్యాసం పూర్తైన అనంతరం న్యాయవాధ వృత్తిలో నిమగ్నమైన విజయ్ సుదీర్ఘ కాలం తరువాత ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ లా విభాగం నుంచి పీహెచ్ పూర్తి చేయడంపై పలువురు అభినందనలు తెలియజేశారు.

## లోకమంతా తత్వ మసి అనే నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలి...

## తాంత్రి రాజన్ నంబూద్రి

**తెలంగాణవీణ, కీసర**

జగత్తులోని ప్రతి ఒక్కరూ తత్వమసి అనే నిజాన్ని గుర్తిస్తే సమసమాజ స్థాపన జరుగుతుందని, వేద భావాలు తొలగిపోతాయని, రహింస పెంపొందుతుందని శబరిమల అయ్యప్ప తాంత్రి రాజన్ నంబూద్రి పేర్కొన్నారు. నవంబర్ 30న తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన 18 మహాపడులతో వేలాదిమంది అయ్యప్ప స్వాములతో నిర్వహించనున్న 18 పడుల మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసే క్రమంలో చీరాల బండ్లగూడ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహకులు మామిడి పాపిరెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాజ్యం నంబూద్రి తో పాటు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ వెంకటేష్ గురు స్వామి లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడుకోవడానికి భక్తి మార్గం ఒకటే అన్నారు. కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడే క్రమంలో ఇలాంటి పూజా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. అందుకు ప్రతి ఒక్క హిందువు హిందు ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. భారీ ఎత్తున చేపడుతున్న 18 పడుల మహా పడిపూజ కార్యక్రమానికి ఆయన రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విచ్చేయనున్న భక్తులకు భోజనాల ఏర్పాటు గాను అవసరమైన వంట పాత్రలను వెంకట్ రెడ్డి గురుస్వామి ఉచితంగా అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సమాజం గురుస్వాములు కీసర మండల జెడ్పిటిసి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ గురు స్వామి,మురళి గౌడ్ గురు స్వామి,మామిడి



పాపిరెడ్డి గురు స్వామి, వడ్లోజు జ్యోతిర్మయా చారి గురుస్వామి, భూపాల్ రెడ్డి గురు స్వామి, గొల్లపల్లి గౌరీ ప్రసాద్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి ధర్మేందర్ రెడ్డి, మోతే వెంకట్ రెడ్డి, మిట్టపల్లి విజయ్ గౌడ్, గురుస్వాములతో పాటు అయ్యప్ప జేఏసీ నిర్వాహకులు వెంకటాపురం దర్శన్ గురుస్వామి, భూపాల్ రెడ్డి మల్లారెడ్డి గొల్లపల్లి గౌరీ ప్రసాద్ జి వెంకట్ రెడ్డి ధర్మేందర్ రెడ్డి సంతోష్ గౌడ్, సునీల్ వర్మ గురుస్వాములు పాల్గొన్నారు. ఈనెల నవంబర్ 30న జరగనున్న ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అయ్యప్ప స్వాములతో పాటు ప్రతి ఒక్కరు విషయాలని కార్యక్రమ నిర్వాహకులు మామిడి పాపిరెడ్డి గురుస్వామి విజ్ఞప్తి చేశారు.

## టిఆర్ఎస్ యువనేత తిరుమల్ రావు మృతి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ ప్రగాఢ సానుభూతి

**తెలంగాణ వీణ/నాచారం:**



బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వీఎస్టీ కాలనీ వాసి తిరుమల్ రావ్ చాల సంవత్సరాలుగా బండారి రాజారెడ్డి నాయత్వం లో పని చేసి నేటి ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డికి ఎంతో నమ్మకంగా పని చేస్తున్న నిజాయితీ గల నాయకుడు తిరుమల్ బుధవారం ఉదయం 10 గంటలకు నిమ్స్ ఆసుపత్రి లో తుది శ్వాస విడిచారు. తిరుమల్ తండ్రి చనిపోయారు. తిరుమల్ కు ఒక అన్న (వాసు)కూడా రాజకీయాల్లో చురుకుగా పనిచేస్తున్నాడు.తిరుమల్ అంత్యక్రియలు గురువారం ఉదయం జరుగుతాయని నాయకులు పేర్కొన్నారు.తిరుమల్ అకాలమరణం తో ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డి, సంతాపం తెలియజేశారు. అలాగే నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ దంపతులు తిరుమల్ తల్లి మరియు అన్న కు ప్రగాఢ సానుభూతి తెలియజేయడమైనది. అలాగే నాచారం లోని అన్ని పార్టీల నాయకులు వచ్చి సంతాపం తెలియజేశారు.

## మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి..

### డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు

**చేగుంట తెలంగాణ వీణ నవంబర్ 7**

చేగుంట. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని గురువారం రోజు చేగుంట మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల తో కలిసి జిల్లా వ్యాప్తంగా సుమారు ఒక లక్ష 37 వేల మంది మహిళలతో 1,37,000 మొక్కలు నాటుతున్నట్టు తెలిపారు. సుమారు 200 కొబ్బరి మొక్కలను నాటుతున్నట్లు ఈ మొక్కల బాధ్యత తీసుకోవాలని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలో నటుతున్న ఈ రెండు వందల మొక్కలను విద్యార్థులు కూడా వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అయిత పరంజ్యోతిని ఆయన అభినందించారు. మనము ఈ మొక్కలను మూడు సంవత్సరాలు కాపాడితే పండ్లను అందించడంతో పాటు మన ఆరోగ్యానికి అవసరమయ్యే ఆక్సిజన్ కూడా అందిస్తుంది.మనం సమాజం నుండి తీసుకోవడమే కాకుండా మనము సమాజాన్ని కూడా ఇచ్చే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి,డిపిఓ ప్రకాష్,ఎంపీడీవో చిన్నారెడ్డి,ఏపిఎం లక్ష్మీనరసమ్మ,ఏపీవో శ్వేత,ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, ప్రిన్సిపల్ సుమతి, నాయకులు జూకోటి రాజు, సీసీలు శ్వేత,శంకర్, రామస్వామి అంజి,స్వామి వివో ఏలు హారిక,సరిత,జ్యోతి, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## 18 పడులతో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ.

**తెలంగాణవీణ, కీసర:**

తత్వమసి సేవా సమాజం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 వ తేదీన 18 పడులతో అయ్యప్ప స్వామి మహా పడి పూజ ను కీసర మండలం లోని చీర్యాల ప్రాంతంలో ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మేరకు పూజకు సంబంధించిన వాల్ పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు.పాపి రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ ఛైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్, తత్వమసి సేవా సమాఖ్య ప్రతినిధి నాయర్ నంబూద్రి,మేడ్చల్ జిల్లా మాజీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, చీర్యాల గ్రామం మాజీ సర్పంచ్ రామిడి వెంకట్ రెడ్డి, రామిడి మల్లారెడ్డి,గౌరీ, జ్యోతిర్మయి చారీ, సునీల్ వర్మ తదితర గురుస్వాములు పాల్గొన్నారు.ఈ మహా పడి పూజ నిర్వహణ కోసం తన వంతుగా రూ.2 లక్షల విరాళం ప్రకటించిన నాగారం మున్సిపాలిటీ ఛైర్మెన్ చంద్రారెడ్డి ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



## అంతా పాల్గొనాలి: మంత్రి సీతక్క



**హైదరాబాద్,నవంబర్7 (తెలంగాణవీణ):**

రాష్ట్రంలో ప్రారంభమైన కులగణన సర్వేలో ప్రజలంతా పాల్గొనాలని, ఊరూరా ఉత్సాహంగా, ఉద్యమంగా కార్యక్రమం సాగాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క ఆకాంక్షించారు.దేశంలో కులగణనకు మొదటి అడుగు తెలంగాణలో పడిందని, దీంతో ప్రజల స్థితిగతులు తెలుస్తాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలను నమోదు చేసుకోవాలని, తద్వారా అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగు తుందని సీతక్క తెలిపారు.

## డిడి కాలనీ, రామంతపూర్ నారాయణ పాఠశాలల స్పోర్ట్స్ మీట్

**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని బాగ్ అంబర్పేట్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, కంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉపేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో డిడి కాలనీ, రామంతపూర్ బ్రాంచ్ ల నారాయణ సిఓ పాఠశాల నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ముఖ్య అతిథులతో పాటు నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం బాల పరమేశ్వర్ రావు, డిడి కాలనీ స్కూల్ ప్రిన్సిపల్ సవిత, రామంతపూర్ స్కూల్ ప్రిన్సిపల్ సరిత అగర్వాల్ మాట్లాడుతూ ఎంతో మంది క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని, విద్యార్థుల యొక్క నైపుణ్యాలను గుర్తించడం కోసం వారి యొక్క ప్రతిభను అందరికీ తెలిసేలా ఇలాంటి స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఏ.ఓ. మల్లికార్జున్ రెడ్డి, ఏ.డి ప్రసన్న, వేణు, వైస్ ప్రిన్సిపల్స్ దివ్య, శిరీష, ఆర్ అండ్ డి యుగంధర్ లు పాల్గొన్నారు.






## గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కి వినతి బిమౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి..**

డివిజన్లోని నెలకొన్న మౌలిక సదుపాయాలు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా కాలనీలలో పారిశుద్ధ్య సిబ్బంది సరిపోవడం లేదని కొత్త ఎస్ఎఫ్ఏ టీమ్ కావాలని వినతి పత్రంలో పేర్కొనట్లు తెలిపారు. మేయర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు కార్పొరేటర్ వెంట డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ నేత పాల్గొన్నారు






